సంపుటి :02 సంచిక :147 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 30 , జూలై 2025

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి




- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ఐనవోలు తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

05

# డాక్టర్..

## శంకర్ దాదా ఎంబీబీఎస్ !

### హనుమకొండ, కాజీపేటలో నకిలీ వైద్యులు




హనుమకొండ ప్రాంతానికి చెందిన బీ కృష్ణ ప్రసాద్ అనే ల్యాబ్ టెక్నీషియన్ సిరి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పేరుతో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, శ్రీకాంత్ అనే ల్యాబ్ టెక్నీషియన్ శ్రీబాలాజీ క్లినిక్ పేరుతో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, శరత్ కుమార్ అనే ఫార్మసిస్టు మైహెల్త్ హాస్పిటల్ నడుపుతున్నాడు. క్లినిక్‌తో పాటు మై హెల్త్ హాస్పిటల్‌పై ఇటీవల వైద్యారోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. అనధికార ఆస్పత్రులను సీజ్ చేశారు. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ డీ లాలయ్యకుమార్, చైర్మన్ డాక్టర్ మహేశ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేయూ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్ఎంసీ చట్టం 34, 54, టీఎస్ఎంపీఆర్ చట్టం 22, బీఎన్ఎస్ 318, 319 ప్రకారం కేసులు నమోదు చేశారు.

– అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

02

- వైద్యారోగ్యశాఖ దాడుల్లో వరుసగా పట్టుబడుతున్న వైనం
- నిందితులు ల్యాబ్ టెక్నీషియన్లు.. ఫార్మసిస్టులు
- ఇంటర్ ఫెయిల్ అయినవారూ ప్రిస్క్రిప్షన్ రాస్తున్నారు..
- ప్రజలారా తస్మాత్ జాగ్రత్త !
- ఎంబీబీఎస్ డాక్టర్లనే ఆశ్రయించండి

## ఈడీ ఎదుటకు ప్రకాశ్ రాజ్

- బెట్టింగ్ యాప్ ప్రమోషన్ పై విచారణ
- గంటపాటు ప్రశ్నలు సంధించిన అధికారులు
- ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 11న రానా, 13న మంచులక్ష్మి హాజరు
- మానిలాండరింగ్ అంశంపై లోతైన దర్యాప్తు

05





## బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం

- సింగరేణి గనుల్లోకి భారీగా చేరిన వరద నీరు
- వాహన రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు
- భూపాలపల్లి ఏరియాలో మందకొడిగా ఉత్పత్తి
- ఈ నెల ఉత్పత్తి లక్ష్యంలో 76 శాతం సాధన

02

## వృత్తి నైపుణ్యాల పెంపునకు ఏటీసీలు




ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

05

## గొర్రెల స్కాం కేసులో ఈడీ సోదాలు

- ఏకకాలంలో ఐదారుగురి ఇళ్లలో తనిఖీలు
- కీలకమైన ఆధారాలు, డబ్బు లావాదేవీల పత్రాలు స్వాధీనం

02



# గొర్రెల స్కాం కేసులో ఈడీ సోదాలు

- ఏకకాలంలో ఐదారుగురి ఇళ్లలో తనిఖీలు
- కీలకమైన ఆధారాలు, డబ్బు లావాదేవీల పత్రాలు స్వాధీనం

అక్షరదర్బార్, హైదరాబాద్ : గత ప్రభుత్వ హయాంలో అమలైన గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. దీనిలో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్‌తో పాటు మరికొందరి ఇళ్లు, కార్యాలయాలను జల్లెడ పడుతున్నది. కుంభకోణంపై గతంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేయగా, ఆ కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. గొర్రెల పంపిణీ పథకంలో సుమారు రూ.700 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు ఏసీబీ ఇప్పటికే గుర్తించింది. 2015లో నాటి తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది లబ్ధిదారులకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు ప్రభుత్వ లెక్కలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఈ పథకం అమలు మొదలు నుంచే అధికారులు, మధ్యవర్తులు కుమ్మక్కై భారీ ఎత్తున నిధులను స్వాహా చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డులు సృష్టించి, ఆ నిధులను నకిలీ ఖాతాలకు మళ్లించి నిందితులు దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ నిధులను బినామీ ఖాతాల్లోకి బదిలీ చేసి, వారంతా వాటాలు పంచుకున్నట్లు దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. స్కాంలో కొందరు కీలక వ్యక్తుల పాత్ర కూడా ఉన్నట్లు ఏసీబీ, ఈడీ అనుమానిస్తున్నాయి. తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఆధారాల ఆధారంగా ఈడీ మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నది.






# బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం

- సింగరేణి గనుల్లోకి భారీగా చేరిన వరద నీరు
- వాహన రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు
- భూపాలపల్లి ఏరియాలో మందకొడిగా ఉత్పత్తి
- ఈ నెల ఉత్పత్తి లక్ష్యంలో 76 శాతం సాధన

అక్షరదర్బార్, భూపాలపల్లి: పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి మందకొడిగా సాగుతున్నది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న11 ఏరియాలు జూలై నెల ఉత్పత్తి లక్ష్యాల్లో 70శాతం వరకు మాత్రమే చేరుకున్నాయి. భూపాలపల్లి ఏరియా కేటీకే-2, కేటీకే-3 ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. సాధారణంగా ఈ ఏరియాలో కార్మికులు రోజుకు 7 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తారు. వర్షాల కారణంగా అది రోజుకు 65 శాతానికి మించి ఉత్పత్తి జరగలేదు. గనుల్లో వరద నీరు చేరడం, రహదారులు బురదమయంగా మారడం, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కారణంగా రవాణా కూడా పెద్దగా జరగలేదు. గనుల్లోకి వాహనాలు వెళ్లలేకపోవడంతో ఓవర్ బర్డెన్ తొలగించడమూ కష్టతరంగా మారింది. సాధారణంగా వర్షాలు కురిసే జూన్, జూలై నెలల్లో రోజువారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధికారులు ముందుగానే తక్కువ నిర్దేశిస్తారు. జూలై నెలలో 2,91,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, 1,96,578 టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తయింది. ఉత్పత్తి లక్ష్యం 76 శాతం మాత్రమే నమోదైంది. సాధారణంగా అధికారులు వేసవిలో ఉపరితల గనుల పరిసర ప్రాంతాల్లో డంప్ యార్డుల్లో బొగ్గును నిల్వ చేస్తారు. వర్షాకాలంలో ఆ బొగ్గును వివిధ పరిశ్రమలకు, విద్యుత్ కేంద్రాలకు, ఉప్పల్ యార్డు వరకు టిప్పర్లు, లారీల్లో సరఫరా చేస్తుంటారు. అక్కడి నుంచి రైలు మార్గం ద్వారా రవాణా చేస్తారు. ప్రస్తుతం బొగ్గు నిల్వలు కూడా దగ్గర పడుతుండటంతో, భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెంచడానికి యాజమాన్యం దృష్టి సారించింది. వచ్చే నెలలోనైనా నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నారు.

## నకిలీ నూనె నిల్వలపై దాడులు

**ఇద్దరు విక్రేతల అరెస్టు**

**రూ.91 వేల విలువైన సరుకు స్వాధీనం**



అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ మట్టెవాడలో నకిలీ కందెన నూనెను అక్రమంగా నిల్వ ఉంచి, వినియోదారులకు విక్రయిస్తున్న ముఠాను టాస్కోఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. మట్టెవాడలో కొందరు నకిలీ కందెన నూనె నిల్వ ఉంచుతున్నారని సమాచారం అందుకున్న సీఐ రాజు బుధవారం టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఇద్దరు నూనె విక్రేతలను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.91,620/- విలువైన నూనెను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను దుకాణ యజమాని నకరకంటి మురళీధరం, దంతూరి ఉదయ్ కుమార్ గా గుర్తించారు.

# డాక్టర్..



# శంకర్ దాదా ఎంబీబీస్!

- హనుమకొండ, కాజీపేటలో నకిలీ వైద్యులు
- వైద్యారోగ్యశాఖ దాడుల్లో వరుసగా పట్టుబడుతున్న వైనం
- నిందితులు ల్యాబ్ టెక్నీషియన్లు.. ఫార్మసిస్టులు
- ఇంటర్ ఫెయిల్ అయినవారూ ప్రిస్క్రిప్షన్ రాస్తున్నారు..
- ప్రజలారా తస్మాత్ జాగ్రత్త ! ఎంబీబీస్ డాక్టర్లనే ఆశ్రయించండి

హనుమకొండ ప్రాంతానికి చెందిన బీ కృష్ణ ప్రసాద్ అనే ల్యాబ్ టెక్నీషియన్ సిరి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పేరుతో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, శ్రీకాంత్ అనే ల్యాబ్ టెక్నీషియన్ శ్రీబాలాజీ క్లినిక్ పేరుతో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్, శరత్ కుమార్ అనే ఫార్మసిస్టు మైహెల్త్ హాస్పిటల్ నడుపుతున్నాడు. క్లినిక్స్‌తో పాటు మై హెల్త్ హాస్పిటల్‌పై ఇటీవల వైద్యారోగ్య శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. అనధికార ఆస్పత్రులను సీజ్ చేశారు. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ డీ లాలయ్యకుమార్, చైర్మన్ డాక్టర్ మహేశ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేయూ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్ఎంసీ చట్టం 34, 54, టీఎస్ఎంపీఆర్ చట్టం 22, బీఎన్ఎస్ 318, 319 ప్రకారం కేసులు నమోదు చేశారు.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

కాజీపేట ప్రాంతం మడికొండలోని సాయిశ్రీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో జూలై 25న వైద్యారోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. భాగ్యలక్ష్మి అనే ల్యాబ్ టెక్నీషియన్ వైద్యురాలిగా చలామణి అవుతూ, జనానికి నకలీ వైద్యం అందిస్తున్నదని గుర్తించారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లో నిందితురాలు ఇష్టారీతిన బెడ్లు, ఐవీ స్టాండ్, ల్యాబ్ నిర్వహిస్తున్నది. అశాస్త్రీయ పద్ధతుల్లో రోగులకు యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్, మలేరియా ఇంజక్షన్లు ఇస్తున్నది. డాక్టర్ల వలె ప్రిస్క్రిప్షన్స్ రాస్తున్నది. పైగా నిందితురాలు భాగ్యలక్ష్మి తనకు అన్ని అనుమతులు ఉన్నట్లు అధికారులను దబాయించడం కొసమెరుపు. నిందితురాలికి భర్త అన్నివిధాలా సహకారం అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీరు ఎలాంటి అనుమతి లేకుండానే ఆసుపత్రి నిర్వహిస్తున్నారని నిర్ధారించారు.

**మడికొండ హైవే పక్కనే ఉన్న శ్రీజ క్లినిక్ లో వైద్యారోగ్యశాఖ అధికారులు ఇటీవల దాడులు నిర్వహించారు. ఇంటర్ ఫెయిల్ అయిన రాజు అనే వ్యక్తి డాక్టర్‌గా చెలామణి అవుతూ జనాలకు అశాస్త్రీయమైన వైద్యం అందిస్తున్నాడు. డాక్టర్ లా ప్రిస్కిప్షన్ రాస్తూ అమాయక రోగుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నాడు. నిందుతుడిపై పోలీసులు ఎన్ఎంసీ చట్టాలు 34, 54 ప్రకారం, టీఎస్ ఎంపీఆర్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేశారు.**

**అలాగే హనుమకొండలోని జూలైవాడలోని యశస్వి క్లినిక్ నిర్వాహకుడు కే రాజు, దీన దయాళ్ నగర్ అభిరామ్ క్లినిక్ నిర్వాహకుడు మహేందర్‌పైనా అధికారులు కేసులు నమోదు చేశారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట త్రినగరాలతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ ఇలాంటి నకిలీ వైద్యులు రోజుకొకరు బయటపడుతున్నారు. ఇంటర్ ఫెయిల్ అయినవారు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. జనాలకు లేనిపోని వైద్యం అందించి డబ్బులు దండుకుంటున్నారు.**

హనుమకొండ, వరంగల్, కాజీపేట పట్టణ ప్రాంతాల్లో నకిలీ వైద్యులు రాజ్యమేలుతున్నారు. ఇంటర్ ఫెయిల్ అయినవారు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. జనాలకు లేనిపోని వైద్యం అందించి డబ్బులు దండుకుంటున్నారు. మూడు పట్టణాల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే పదుల సంఖ్యలో నకిలీ వైద్యులపై కేసులు నమోదయ్యాయి. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ వీ నరేశ్‌కుమార్ నేతృత్వంలో రాష్ట్ర మెడికల్ ప్రాక్టీషనర్స్, పారామెడికల్ రిజిస్ట్రార్ డాక్టర్ డీ లాలయ్య కుమార్, చైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్, సిబ్బంది చేస్తున్న దాడుల్లో ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దాడుల్లో సరైన అర్హతలు, లైసెన్స్‌లు లేకుండా కొందరు వైద్యం చేస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం ఎవరైనా.. అలోపతి వైద్యం చేయాలంటే ఎంబీబీఎస్, ఆపై విద్యార్హతలు ఉండాల్సిందే. కానీ అర్హతలేమీ లేకుండానే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 'ఆర్ఎంపీ' 'పీఎంపీ' బోర్డులుపెట్టి ఎంతోమంది 'వైద్యం' చేస్తున్నారు. రోగులకు ఎడాపెడా మాత్రలు ఇవ్వడం, ఇంజక్షన్లు చేయడమే కాకుండా సెలైన్ పెట్టడం, కొన్నిచోట్ల శస్త్రచికిత్సలు కూడా చేస్తున్నారు. ఇలాంటి నకిలీ డాక్టర్ల వద్ద వైద్యం పొందడం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివారి చేతిలో ఎంతోమంది ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు.

### ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్సే చేయాలి..

జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్ఎంపీ) అంటే ఎంబీబీఎస్ చేసినవారై ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్స అందించేవారిని 'రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు' అంటారు. వీరు గాయాలకు కట్టు కట్టడం, రక్తపోటు, జ్వరం చూడటం, పారాసిటమాల్ మాత్రలు ఇవ్వడం వరకే పరిమితం కావాలి. మందుల చీటీ రాయడం, ఇంజక్షన్లు, వివిధ రకాల చికిత్సలు అందించడం, ఇష్టారీతిన మాత్రలు ఇవ్వడం, సెలైన్ పెట్టడం, శస్త్రచికిత్సలు లాంటివి చేయకూడదు. కానీ చాలాచోట్ల వీరు క్లినిక్‌లు నడుపుతూ అన్ని రకాల వైద్యచికిత్స చేస్తున్నారు. ప్రస్తుతం నకిలీ వైద్యులు రోగులకు ఇష్టారీతిన యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నారు. అధిక డోసు యాంటీబయాటిక్స్ ఇస్తుండటం వల్ల ప్రజల్లో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) పెరిగిపోతోంది. అంటే ఇలాంటి వ్యక్తులకు భవిష్యత్తులో ఎంత హైడోసు యాంటీబయాటిక్స్ ఇచ్చినా పనిచేయవు. వారి శరీరంలోని బ్యాక్టీరియాకు మందులను తట్టుకునే శక్తి పెరిగి.. వ్యాధులు నయం కావు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌లోని పెద్దాసుపత్రులకు చికిత్సకు వస్తున్న చాలామందిలో ఏఎంఆర్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్టెరాయిడ్స్ మందులను ఇవ్వడం వల్ల అనేక రకాల దుష్ప్రభావాలు ఉంటాయని.. మధుమేహం, ఊబకాయం, చెడు కొలెస్ట్రాల్ పెరగడంతోపాటు మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంటుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మంది వరకు అర్హతల్లేకుండా వైద్యం అందిస్తున్నారని అంచనా. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 4 వేల మంది వరకు ఉన్నట్లు సమాచారం.

### పట్టుబడితే శిక్ష.. భారీగా జరిమానా..

అనుమతి లేని సర్టిఫికెట్ కోర్సులతో హాస్పిటల్ నిర్వహిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టీజీఎంసీ చైర్మన్ నరేశకుమార్ హెచ్చరిస్తున్నారు. ఇంటర్ ఫెయిల్ అయి కొందరు వైద్యులుగా వైద్యం చేయడం తమను ఆశ్చర్యపరిచిందని వాపోయారు. మడికొండ హైదరాబాద్ హైవేలో శ్రీజ క్లినిక్ ఏర్పాటు చేసిన రాజు అనే వ్యక్తి తాను డాక్టర్ అని పేర్కొంటూ ప్రిస్క్రిప్షన్స్ రాస్తున్నాడని, ఫేక్ రిజిస్ట్రేషన్ నంబర్ రాసి, ఇంజక్షన్లు కూడా ఇస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. అలాగే హనుమకొండ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ డీ అడిక్షన్ సెంటర్ నిర్వాహకుడు రాము తాను డాక్టరనంటూ ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో నిందితులపై పోలీసు స్టేషన్లలో కేసు నమోదు చేశామన్నారు. వారికి కఠిన శిక్షలు పడేలా చేస్తామని చెప్పున్నారు. ఇప్పటికి అయినా అర్హత లేని నకిలీ వైద్యులు తమ ఫరిదికి మించి వైద్యం చేసి ప్రజల ఆరోగ్యం ఆడుకోవడం మానుకోవాలని, పలు అసోసియేషన్ ల ద్వారా గ్రామీణ ప్రాంతల్లో వైద్యం పేరుతో 70 శాతం అర్హత లేని నకిలీ వైద్యులు పట్టణ ప్రాంతాల్లోనే ఉంటూ ప్రజలను, ప్రభుత్వాలను ప్రక్కతోవ పట్టించే మోసపూరిత ప్రకటనలు ఆపాలని సూచిస్తున్నారు. ఎవరైనా నకిలీ వైద్యులుగా ప్రజలకు వైద్యం అందిస్తున్నట్లు గుర్తిస్తే, వారికి న్యాయస్థానం ఏడాది పాటు జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తుందని హెచ్చరిస్తున్నారు.

## పదోన్నతులతో బాధ్యతలూ పెరుగుతాయి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

అక్షరదర్బార్, హనుమకొండ: పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన, ఇ.రాజు, వి జయకుమార్, బి రాజమౌళి, పి.సారయ్య, యం నరేంద్ర చారి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం సీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.



# చిన్నారులను ఆశీర్వదించిన చల్లా దంపతులు

అక్షర దర్బార్, సంగెం : మండలం లోని కుంటపల్లి గ్రామ నివాసి, బీఆర్ఎస్ యువ నాయకులు యార బాలకృష్ణ - కళ్యాణి దంపతుల కుమారులు అనీష్ కృష్ణ, అధిష్ కృష్ణల మొదటి పుట్టినరోజు వేడుకలో బుధవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్లు, పారిశుధ్యం తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పురపాలక సంఘంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల దశలను, నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో అడిషనల్ కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీలు చేశారు. అడిషనల్ కలెక్టర్ లబ్ధిదారులను కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిబంధనలకు లోబడి నిర్మించుకోవాలని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వారానికి ఒక రోజు ఫాగింగ్ చేయాలని, కాలనీలను మున్సిపల్ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, కమిషనర్ కే.సుష్మ, మున్సిపల్ ఏఈ రంజిత్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.




అక్షర దర్బార్ Voice of the people

www.aksharadarbar.com

బుధవారం 30.07.2025




# అట్టడుగు వర్గాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

■ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్

అక్షరదర్బార్, దుగ్గొండి : అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు. బుధవారం స్థానిక నూతన కాంగ్రెస్ కమిటీతో కలిసి మండలంలో ఉన్న మండల అధికారులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. దుగ్గొండి ఎంపీడీవో, ఎమ్మార్వో తో పాటు ఎస్ఐ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు తీసుకెళ్తున్న ప్రజా నాయకుడు దొంతి మాధవ రెడ్డి అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబానికి కూడా రేషన్ కార్డ్ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు అయ్యేలా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేశారన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టంగా బలపరుస్తూ, సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్, ఉపాధ్యక్షులు నల్ల వెంకటయ్య, కామ శోభన్ బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బొల్లపెల్లి రాము, నియోజకవర్గ యూత్ నాయకులు ద్యాగం శివాజీ, గిన్నె స్వామి, విరాట్, రాజేశ్వర్ రావు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కృష్ణను అభినందించిన డీఎంహెచ్ఓ



అక్షర దర్బార్, పరకాల : టీబీ ముక్త్ భారత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా క్షయ నివారణ శాఖ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా దగ్గు, జ్వరంతో బాధపడుతున్న రోగులకు అందుబాటులో ఉంటూ అధిక ఎక్సరేలు తీసిన పరకాల ప్రభుత్వ రేడియోగ్రాఫర్ రాసమల్ల కృష్ణను డీఎంహెచ్ ఓ డా. అప్పయ్య, జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డా. హిమబిందు, డీసీహెచ్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ శాలువాతో సత్కరించి అభినందించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

■ పరకాల పట్టణ ఎస్సై విఠల్

అక్షర దర్బార్, పరకాల : పరకాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఘనంగా ప్రహారి క్లబ్ సమావేశము పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా పరకాల పట్టణ ఎస్సై విఠల్ పాల్గొని మాట్లాడుతూ పరకాల పట్టణంతోపాటు మన రాష్ట్రాన్ని కూడా డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మించాలని కోరారు. యువత చెడు అలవాట్లను వదిలేసి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫ్రెండ్లీ టీచర్ స్వామి, పేరెంట్ టీచర్స్ దంచనాల రాజు, సీనియర్ ఉపాధ్యాయురాలు పుష్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

■ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా నడికూడ తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీల్దార్ రాణిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండలానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ - సుహాసిని దంపతుల కుమార్తె దివ్య- ప్రసాద్ ల వివాహ వేడుకలు బుధవారం హైదరాబాద్ లోని నైనా కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట రావుల జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, రావుల రవిచందర్ రెడ్డి, హరిష్ నాయక్, సట్ల వెంకన్న, చిలువేరు సమ్మయ్య గౌడ్, వీరు నాయక్, భానోత్ వెంకన్న, బిర్రు వెంకన్న, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, కమటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ పాఠశాలలో ఘనంగా మాక్ పోలింగ్

అక్షర దర్బార్, నర్సంపేట : బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర ద స్కూల్, బిట్స్ స్కూల్లో బుధవారం రోజు పోలింగ్ (మాక్ ఎలక్షన్) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 42 మంది విద్యార్థులు నామినేషన్ వేశారు. ఇందులో ఎస్ పీ ఎల్ పదవి కోసం 10 మంది విద్యార్థులు ఎస్ పీ ఎల్ పదవి కోసం 11 మంది విద్యార్థులు క్యాప్టెన్ కోసం 11 మంది విద్యార్థులు వైస్ కెప్టెన్ కోసం 10 మంది విద్యార్థులు నామినేషన్ వేసి ఎన్నికల బరిలో నిలుచున్నారు. మాక్ పోలింగ్ ఉదయం 10:40 నుండి ఒంటిగంట వరకు నిర్వహించగా ప్రతి విద్యార్థి వరుస క్రమంలో ఈవీఎం మిషన్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ విద్యాసంస్థల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్ ఏ ఓ సురేష్, బాలాజీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామరాజు హాజరై వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రత్యక్ష ఎన్నికలు జరిగినట్టు ఈ కార్యక్రమం జరిగిందని సామాజిక చైతన్యంలో ఎన్నికల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు ఓటు వినియోగ అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. మధ్యాహ్నం పోలింగ్ సమయం పూర్తికాగానే ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఈవీఎంలను భద్రపరిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దీనికి సంబంధించిన ఎన్నికల ఫలితాలు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, ప్రిన్సిపాల్ జ్యోతి, ఎలక్షన్ ఆఫీసర్స్ హరిణి, కళ్యాణి, శ్వేత, డీ. అనిత, విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు



అక్షరదర్బార్, హనుమకొండ : హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘణపురం, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కాజీపేట దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కాజీపేట ఉర్సు (సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా) ఉత్సవాలకు ఆహ్వానించారు.

# జిల్లాస్థాయి పోటీల్లో ములుగుపల్లి విద్యార్థుల ప్రతిభ



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : భూపాల్ పల్లి జిల్లాకేంద్రం లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ములుగు పల్లి విద్యార్థులు ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. లాంగ్ జంప్ పోటీల్లో పీ విక్కి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి, రన్నింగ్ పోటీలో వేముల రాజు తృతీయ బహుమతి సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్ శిక్షణలో పతకాలు సాధించారని అన్నారు. ప్రపంచ జనాభా దినం సందర్భంగా జిల్లా స్థాయిలో రెండవ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన బొల్లి శివ గ్రీష్మ కి నగదు ప్రైజ్ మనీ అందచేశారు. ములుగు పల్లి విద్యార్థుల ప్రతిభ సాధించడం పట్ల ఉపాధ్యాయ బృందం అనిల్ నాయక్, సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్ర కల, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు.



## ఉపాధి డబ్బులు కాజేసిన వారిపై

# క్రిమినల్ కేసు పెట్టాలి

- సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ

జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలోని గుంటూరుపల్లి గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులలో 40 లక్షలు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాల మండల కేంద్రంలో మల్లేష్ మాట్లాడుతూ ఒక గుంటూరు పల్లె గ్రామ పరిధిలోని 40 లక్షల వరకు అవినీతి జరిగిందంటే అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టు కనబడుతుందని ఆయన అన్నారు. ప్రతి ఏడు ఇలాంటి అవినీతి మండలంలో పలు దిక్కులు జరిగినా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అవినీతికి ఆస్కారం లేకుండా ఉపాధి నిధులన్నీ లబ్ధిదారులకు చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మండల అధికారి, స్థానిక పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహిస్తూ ఎవరైతే అవినీతికి పాలు పడ్డారో వారి నుండి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యుడు జీ పోశయ్య మొగుళ్ళపల్లి ఇన్చార్జి ఎంపీవో రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచార చట్టం ద్వారా దరఖాస్తు ద్వారా సమాచారం అడిగితే రెండు నెలలు గడుస్తున్నా సరియైన సమాచారం రాకపోవడంతో అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యుడు జీ పోషయ్య తెలిపారు. ప్రభుత్వం చట్టాలను గౌరవించని పంచాయతీ కార్యదర్శి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

- చిట్యాల మండలకేంద్రంలో విస్తృత తనిఖీలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



అక్షర దర్బార్, చిట్యాల : పంటలకు అవసరమున్న ఎరువులను ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం చిట్యాల మండల కేంద్రంలో పర్యటిస్తూ సహకార సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల దుకాణాలు, పశువుల ఆసుపత్రి, ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిట్యాల మండలంలో సహకార సంఘాలు ద్వారా రైతులకు ఎరువుల విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. చిట్యాల మండలంలో యూరియా కొరత ఉందని మంగళవారం జరిగిన సమావేశంలో ఎందుకు చెప్పలేక పోయారని ఏఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కావాలంటే ఆర్గానిక్ ఎరువులు కొనాలని ఆంక్షలు పెడితే సహించొద్దని పోలీసు కేసులు నమోదు చేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అనంతరం ఓడీసీఎంఎస్, ఆగ్రోస్, గ్రోమోర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తూ ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలనిస్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టించిన ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ సమస్య పట్ల ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతరం ఎరువులు విత్తన దుకాణాలను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువులు ఎంత మేర పంటలకు వినియోగించాలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. భూ భారతి దరఖాస్తుల ప్రగతిని సమీక్షించి, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డు గదిని పరిశీలించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన, వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం ద్వారా విక్రయించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. పశువుల ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.
అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సూచించారు. ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని స్టోర్, రక్త పరీక్ష గది, ఓపీ రిజిస్టర్ పరిశీలించారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఎంతమంది వైద్య సేవలకు వస్తున్నారని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో సహకార అధికారి వాలియా నాయక్, పశు సంవర్ధక శాఖ డీడీ డాక్టర్ కుమార స్వామి, ఆర్డీఓ రవి, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్, ఏవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, పీఏసీఎస్ ఛైర్మన్ క్రాంతి కుమార్, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.







# వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలను ప్రోత్సహించాలి
- జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం నాగారం గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం, పరకాల ప్రాంతీయ వైద్య శాలను హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్న పిల్లలు, గర్భిణులకు ప్రభుత్వం అందించే వ్యాక్సిన్ లను పరిశీలించారు. ఉపకేంద్ర రికార్డులను పరిశీలించి, ఐసీటీసీ సెంటర్, బ్లడ్ బ్యాంకు, బర్త్ ప్లాన్ ట్యాగ్డ్ ఫెసిలిటీ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి లోని బాలింతలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ డెలివరీ శాతాన్ని పెంచాలని ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగే విధంగా వైద్యులు సేవ చేయాలని తెలిపారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ప్రభుత్వాస్పటల్ సూపరింటెండెంట్ డా.గౌతమ్ చౌహాన్, ఆర్ ఎం ఓ డా. బాలకృష్ణ, సూపర్వైజర్ ప్రశాంతి, సునీత ఏ ఎన్ ఎం, హెల్త్ అసిస్టెంట్ లు శ్రీధర్, వేణుగోపాల్, విద్యాసాగర్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

- నాచినపల్లి హైస్కూల్ హెచ్ఎం జ్యోతిలక్ష్మి
- విద్యార్థులచే అవగాహన ర్యాలీ



అక్షర దర్బార్, దుగ్గొండి : పొగాకు ఉత్పత్తులు ముఖ్యంగా ధూమపానం ఉపయోగించినప్పుడు మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉంటాయని అందుకు విద్యార్థులు దూరంగా ఉండాలని మండలంలోని నాచినపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి బుధవారం విద్యార్థులు గ్రామంలో పొగాకు ఉత్పత్తులు వాడడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ పొగాకు వినియోగానికి దూరంగా, ఉండాలన్నారు. పొగ తాగడం మానేసి జీవితాన్ని ఆస్వాదించాలన్నారు. మీరు కాలుస్తున్నది సిగరెట్ ను కాదు మీ జీవితాన్ని, ధూమపానం వద్దు జీవితమే ముద్దు అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో ప్రదర్శించిన పొగాకును వ్యతిరేకించండి వీధి నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీనివాస్, సుమలత, సుధీర్ కుమార్, మంజుల, ప్రదీప్ పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ఐనవోలు తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

అక్షరదర్బార్, ఐనవోలు: భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులంతా తాము దరఖాస్తులు సమర్పించి అధికారులు ఎప్పుడు పరిష్కరిస్తారా... సమస్యలను అని ఎదురుచూస్తున్నారని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు పరిష్కారం దిశగా ముందుకు కదలాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతామని తెలిపారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, ఆర్ఐలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# ఈడీ ఎదుటకు సినీనటుడు ప్రకాష్ రాజ్

- బెట్టింగ్ యాప్ ప్రమోషన్పై విచారణ
- గంటపాటు ప్రశ్నలు సంధించిన అధికారులు
- ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 11న రానా, 13న మంచులక్ష్మి హాజరు
- మానిలాండరింగ్ అంశంపై లోతైన దర్యాప్తు

అక్షరదర్బార్, హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. దర్యాప్తును స్పీడప్ చేసింది.ఈ కేసులో సినీనటుడు ప్రకాష్‌రాజ్ బుధవారం ఉదయం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఈడీ అధికారులు కొన్ని గంటల పాటు ప్రకాశ్రాజ్ను విచారించారు. యాప్ ప్రమోషన్పై అనేక ప్రశ్నలు సంధించి, జవాబులు రాబట్టారు. ప్రకాశ్రాజ్ వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ప్రకాశ్రాజ్తో పాటు నటులు రానా, విజయ్ దేవరకొండతో పాలు మొత్తం 29 మంది సినీనటులు, యూట్యూబర్లు, ఇన్ఫ్లుయెన్సర్లపై పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో కేసులు నమోదయ్యాయి. నిందితులు 'జంగిల్ రమ్మీ', 'జీత్‌విన్', 'లోటస్ 365' వంటి బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ చేశారు. యాప్‌ల వ్యవహారంలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ కేసుకు సంబంధించి పలువురు సినీ ప్రముఖులకు ఇప్పటికే ఈడీ నోటీసులు జారీ చేసింది. గతంలో రానాకు జూలై 23న విచారణకు హాజరు కావాలని నోటీసు ఇవ్వగా, ఆయన గడువు కోరడంతో ఆగస్టు 11న రావాలని ఈడీ సూచించింది. అలాగే, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసుల్లో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. పెద్ద పెద్ద నటులు బెట్టింగ్ ప్రమోషన్ల చేయడం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడమే కాకుండా, కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కాని.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు మాత్రం వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. ల నేపథ్యంలో తెలంగాణ పోలీసులు



ఇప్పటికే సినీ ప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్ఫ్లుయెన్సర్లపై ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

## పోలీస్ డ్యూటీ మీట్ కు సర్వం సిద్ధం..



అక్షరదర్బార్, మామునూర్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూర్ పీటీసీ వేదికగా గురువారం నుంచి మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2025 నిర్వహణకు సర్వం సిద్ధమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. డ్యూటీ మీట్ ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు ఇక్కడికి వచ్చిన అతిధులకు వసతి భోజన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# వృత్తి నైపుణ్యాల పెంపునకు ఏటీసీలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షరదర్బార్, భూపాలపల్లి: యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఆయన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రూ.42.64 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఏటీసీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో కోర్సుల వివరాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కోర్సులు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ ఉన్నాయని తెలిపారు. రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 102 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు ఉదయం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో కోర్సుల వివరాలను తెలిపే గోడపత్రికని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, అప్పని కిషన్, పిప్పలా రాజేందర్, రంజిత్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## మహిళను తిట్టి, కొట్టిన కేసులో ఇద్దరికి జైలుశిక్ష

- రూ.వెయ్యి జరిమానా



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ఒక మహిళను అసభ్యకరంగా తిట్టి, కొట్టిన ఇద్దరు వ్యక్తులపై భూపాలపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దిలీప్ కుమార్ రెండు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే మొగుళ్లపల్లి మండలం లోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దూడపాక రాజు, దూడపాక సంగీతలపై 2016 సంవత్సరంలో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఒక మహిళ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై తొగటి రమేష్ కుమార్ సదరు దూడపాక రాజు, దూడపాక సంగీత ల పై క్రైమ్ నెంబర్ 60/2016 అండర్ సెక్షన్ 290, 354 రెడ్ విత్ 34 ఐపిసి కేసు చేయడం జరిగింది. ఇట్టి కేసు లో తగిన సాక్ష్యాధారాలు ఇప్పటి మొగుళ్లపల్లి తో తొగటి రమేష్ కుమార్ కోర్టు కి సమర్పించారు. బుధవారం సాక్షాధారాలు పరిశీలించిన భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జ్ దిలీప్ కుమార్ నాయక్ కేసులో విచారణ చేపట్టి వాదోపవధన లు విని తగిన సాక్ష్యాధారాలు నిరూపణ కావడం తో నేరస్థులకు 2 సంవత్సరాల జైలు శిక్ష, 1000 రూ. జరిమానా విధించారు. సరియన సమయానికి కేసుకు సంబంచిన తగిన ఆధారాలు సమర్పించి శిక్ష పడేవిందంగా ఆధారాలు సమర్పించి అప్పటి ఎస్సై రమేష్ కుమార్ మొగుళ్లపల్లి ప్రస్తుత ఎస్సై బోరగాల అశోక్, అడిషనల్ పీపీ కుమార్ , కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ సుమలతను అధికారులు అభినందించారు.



# సీఎంతో కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి భేటీ

అక్షరదర్బార్, హైదరాబాద్:కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. సమావేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ ఇన్‌చార్జ్ పాదయాత్ర, ఆగస్టు 5, 6, 7వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు పార్లమెంటులో ఆమోదం సంపాదించడం, జంతర్ మంతర్ వద్ద ధర్నా, రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేత తదితర అంశాలపై కీలకంగా చర్చించారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్
విప్లవంలో
భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం
QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా
వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 606, Telangana State. Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915